ప్రొద్దుటూరు వ్యాపార వాణిజ్య రంగాలకు, ఆధ్యాత్మిక, సాహిత్య కళా రంగాలకు ఒకప్పుడు ప్రసిద్ధి. అదే స్థాయిలో ఇప్పుడు అన్ని రకాల అసాంఘిక కార్యకలాపాలకు, అవినీతి, అక్రమాలకు నిలయంగా మారింది. ఒకప్పుడు ప్రొద్దుటూరు రియల్ ఎస్టేట్ వ్యాపారం నమ్మకానికి మారుపేరుగా ఉండేది. ఇప్పుడు అక్రమ ఆదాయమే పరమావధిగా కొందరు స్థలాల బ్రోకర్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా పెద్ద ఎత్తున అక్రమాలు సాగిస్తున్నారు. వీరికి కొందరు డాక్యుమెంటు రైటర్లు సహకారం అందిస్తున్నారు. వీటన్నింటిని అధికార బద్ధంగా మార్చడానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని కొందరు కరెప్షన్ కింగ్‌లు అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. వీరి అండతో ఇప్పుడు ప్రొద్దుటూరులో ఫోర్జరీ గ్యాంగ్‌లు చెలరేగిపోతున్నాయి. చనిపోయిన వారి పేరుతో ఆస్తులను ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేసి అమ్మకాలు సాగిస్తున్నాయి.



ప్రొద్దుటూరులో ఫోర్జరీ గ్యాంగులు


రాత్రివేళల్లో సైతం రిజిస్ట్రేషన్లు జరుగుతున్న దృశ్యం

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమే అడ్డా
- ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులపై కన్ను
- డాక్యుమెంటు రైటర్లే సూత్రధారులు
- కరెప్షన్ కింగ్‌లుగా మారిన అధికారులు
- చనిపోయిన వారిపేర ఆధార్ కార్డుల సృష్టి
- ఆనక వారి ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్లు
- ప్రొద్దుటూరులో సాగుతున్న నయా దందా


కార్యాలయ ప్రాంగణంలోనే ఉన్న డాక్యుమెంట్ రైటర్లు

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 11: ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయ కేంద్రం అడ్డాగా ఫోర్జరీ గ్యాంగులు తయారయ్యాయి. ఈ గ్యాంగులు ఇటీవల కొత్తపల్లె పంచాయతీ సర్వేనెంబరు 297లోని 316, 317 నెంబరు ప్లాట్‌లను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేశారు. ఈ ప్లాట్లకు సంబంధించిన యజమాని సన్నుతి చిన్నపుల్లయ్య (73) అనే ఆర్యవైశ్యుడు మరణించాడు. ఆయన కుమారులు హైదరాబాద్‌లో ఉంటున్నారని తెలుసుకుని అతని పేరుతో ఈ రెండు నెంబర్లలో ఉన్న 7 సెంట్ల ఆస్తిని అక్రమంగా కాజేయాలని యత్నించారు. మార్కెట్ వాల్యూ ప్రకారం ఇది రూ.40 లక్షలు పలుకుతుంది. దీంతో చనిపోయిన సన్నుతి చిన్న పుల్లయ్య పేరుతో జిన్నా రోడ్డులోని 15-207-1 గల డోర్‌నెంబరు పేరుతో ఒక వృద్ధుడికి ఫేక్ ఆధార్ కార్డు(905469484522) సృష్టించారు. కొత్తపల్లె పంచాయతీ డీసీఎస్ఆర్ కాలనీకి చెందిన షేక్ మునాఫ్ అనే వ్యక్తి పేర రెండు ప్లాట్లను ఈ ఏడాది జనవరి 6వ తేదీన డాక్యుమెంటు నెంబరు 290/2024 ఫేక్ వ్యక్తి సన్నుతి చిన్నపుల్లయ్యపేర రిజిస్ట్రేషన్ చేశారు. ఇందులో సాక్షులుగా కొత్తపల్లె పంచాయతీ ఖాదరబాద్‌కు చెందిన మిట్టపల్లె జమీర్, ప్రొద్దుటూరు కోనేటి కాల్వ వీధికి చెందిన షేక్ మిట్టపల్లె అర్షద్ అనే యువకులను పెట్టారు. ఫేక్ ఆధార్ కార్డు సృష్టించి రెండు ప్లాట్లను విక్రయించడంలో ఖాదరబాదరకు చెందిన వైసీపీ వార్డుమెంబరు భర్త కీలకంగా వ్యవహరించారు. దీనికి మడూరు రోడ్డులోని ఎస్.బ్రహ్మతేజ అనే ఒక డాక్యుమెంటు రైటర్ సూత్రధారి.

అధికార పార్టీ వారు కావడంతో..

ఈ వ్యవహారం మరణించిన సన్నుతి చిన్నపుల్లయ్య బంధువులకు తెలిసింది. సన్నుతి చిన్నపుల్లయ్య స్వంత అల్లుడు అధికార వైసీపీలో ఉంటున్నారు. అక్రమ రిజిస్ట్రేషన్‌పై అధికారపార్టీ ప్రజాప్రతినిధి సోదరుడు (ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి)వద్ద పంచాయితీ పెట్టారు. దీంతో ఆయన ఈ గ్యాంగులోని వారందరినీ పిలిపించి ఈ డాక్యుమెంటు రద్దు చేసుకోవాలని లేదంటే కేసులు పెట్టి జైలుకు పంపుతారని బెదిరించారు. ఇరువురూ అధికార పార్టీకి చెందిన వారు కావడంతో ఈ విషయం బయటకు పొక్కకుండా కేసు నమోదు కాకుండా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులను ప్రజాప్రతినిధి సోదరుడు మేనేజ్ చేసి జనవరి 18వ తేదీన ఇరు పార్టీలు ఆ డాక్యుమెంటును 721 /2024 పరస్పర అంగీకారంతో రద్దు పరుచుకున్నట్లు కథ ముగించారు. ఈ ఫోర్జరీ గ్యాంగును కేసు నుంచి బయట వేశారు.

పాతబిల్డింగ్ కూల్చేసి..

ఇదే కోవలో గత ఏడాది డిసెంబరు 23న ఇదే కొత్తపల్లె పంచాయతీలోని మోడమీదిపల్లె గ్రామపొలం సర్వేనెంబరు 201లోని ఎన్జీవో కాలనీ ప్లాట్ నెంబరు 171ని మరో ఫోర్జరీ గ్యాంగు అక్రమ రిజిస్ట్రేషన్ చేసింది. దాదాపు రూ.కోటి విలువ చేసే 7.5 సెంట్ల విస్తీర్ణంగల ఈ ఆస్తిని అక్రమంగా కాజేయడానికి యత్నించారు. ఈ ప్లాట్ యజమాని కిదంబి అనంతాచార్యులు (68) చాలాకాలం క్రితం మరణించారు. అతని కుమారులు హైదరాబాదులో ఉంటున్నారు. కిదంబి అనంతాచార్యులకు ఎన్‌జీవో కాలనీలోని 171 ప్లాట్ స్థలంలో ఒక పాత బిల్డింగ్ ఉండేది. ఒక ముఠా దీనిపై కన్నేసింది. ఏకంగా కిదంబి అనంతాచార్యుల పేరుతో ఎర్రగుంట్ల టౌన్ సుందరయ్య కాలనీ డోర్‌నెంబరు 1/17-1 ఇంటిలో నివాసం ఉంటున్నట్లు ఒక వ్యక్తికి ఫేక్ ఆధార్ (388500816788) సృష్టించారు. ఈ డాక్యుమెంటు స్టాంపు కాగితాలు కూడా నెల్లూరు జిల్లా రాపూరు మండలం సిద్దవరం గ్రామంలోని జి.హరిబాబు అనే లైసెన్సుడు స్టాంపు వెండర్‌వద్ద కొన్నారు. రూ.కోటి విలువైన ఈ ప్లాటులో ఉన్న పాత బిల్డింగ్‌ను ఏకంగా కూలదోసి దానిని ఖాళీ స్థలంగా చూపించి మైదుకూరు మండలం ఎర్రబల్లే గ్రామానికి చెందిన డోర్ నెంబరు 1/8-ఏ ఇంటిలో నివాసం ఉండే ఆదిబోయిన గంగయ్య (40) ఆధార్ నెంబరు (6479 04321074)కు డిసెంబరు 23న విక్రయించారు. ఇందులో సాక్షులుగా చిత్తూరు జిల్లా కొర్లకుంట మారుతీనగర్‌లోని 20-7-496 డోర్‌నెంబరులో నివాసం ఉండే సి.భాస్కర్‌రెడ్డిని, చాపాడు మండలం నాగులపల్లెకు చెందిన నారపరెడ్డి ప్రదీప్‌రెడ్డి అనే వ్యక్తిని పెట్టారు. ఈ డాక్యుమెంటును ఎస్.కమాల్ బాషా రూపొందించారు. ఈ విషయం ఆలస్యంగా ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలిసిన వెంటనే హైదరాబాదులో ఉన్న ఆయన కుమారులు ప్రొద్దుటూరుకు వచ్చి విచారించారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగిన విషయాన్ని తెలుసుకుని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సబ్ రిజిస్ట్రార్ అధికారులకు తెలిపారు. ప్రస్తుతం ఈ ఫిర్యాదుపై రూరల్ పోలీసు స్టేషన్‌లో విచారణ జరుగుతోంది. ఇంకా కేసు నమోదు చేయలేదని సీఐ రమణారెడ్డి తెలిపారు.

ఐజీ కార్యాలయం విచారణ జరిపితే..

ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల పరిణామాలను బట్టి ప్రొద్దుటూరులో ఫోర్జరీ గ్యాంగులు ఏ స్థాయిలో దందా సాగిస్తున్నాయో తేటతెల్లమౌతోంది. వీరిపై క్రిమినల్ చర్యలు తీసుకోకుండా పంచాయితీలు సెటిల్‌మెంట్లు చేసి అధికారులు చేతులు దులుపుకుంటూ పోతే మరిన్ని ఆస్తులను ఇలాంటి ఫోర్జరీ గ్యాంగులు కొల్లగొట్టే ప్రమాదం లేకపోలేదు. ఇదంతా డాక్యుమెంట్ రైటర్లకు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కీలక అధికారులకు తెలిసే జరుగుతున్నాయి. అనంతాచార్యుల డాక్యుమెంటులోనే అతని సంతకాన్ని ఐదు పేపర్లలో ఐదు రకాలుగా పెట్టారు. దీన్ని బట్టి డాక్యుమెంటు రైటర్‌కు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులకు అది ఫేక్ అని తెలిసే వారిచ్చే డబ్బులకు ఆశపడి రిజిస్ట్రేషన్ చేశారని అంటున్నారు. ఇప్పటికైనా ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అడ్డాగా సాగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో అధికారులు, డాక్యుమెంట్ల రైటర్ల పాత్రపై ఐజీ కార్యాలయం విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయి.

నేడు పులివెందులలో
వైఎస్ షర్మిల బస్సు యాత్ర

- జిల్లా వాసుల్లో ఉత్కంఠ



పులివెందుల, ఏప్రిల్ 11: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిల మూడురోజుల విరామం తరువాత చేపడుతున్న బస్సుయాత్ర సొంత ఊరు పులివెందులలో మొదలు కానుంది. శుక్రవారం ఉదయం 11గంటలకు ఇడుపులపాయ నుంచి ప్రారంభమయ్యే బస్సుయాత్ర వేంపల్లె, వేముల, లింగాల, సింహాద్రిపురం మండలాల మీదుగా సాగుతుంది. రాత్రి 9 గంటల ప్రాంతంలో పులివెందుల పూలంగళ్ల కూడలిలో జరిగే సమావేశంలో షర్మిల ప్రసంగించనున్నారు. దీంతో పులివెందుల నియోజకవర్గ ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం కావడం, అందులోను షర్మిల వైసీపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో దిగడంతో.. పులివెందుల ప్రజలు ఏవైపు నిలుస్తారో బస్సు యాత్రకు జనాలు ఏమేరకు వస్తారో అనేది అందరికీ ఉత్కంఠగా మారింది. అందులోను మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి హత్య చేశారని, అతనికి వైసీపీ మళ్లీ ఎంపీ టికెట్ ఇచ్చిందని, హత్యా రాజకీయాలు ప్రోత్సహించవద్దని డాక్టర్ సునీత సైతం షర్మిల వెంట ఉంటూ బస్సు యాత్రలో ప్రసంగిస్తున్నారు. పులివెందుల పూలంగళ్ల కూడలిలో జరిగే సమావేశంలో షర్మిల ఏ విధంగా ప్రత్యర్థులపై విరుచుకుపడతారో అని అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. షర్మిల బస్సుయాత్ర పులివెందుల నియోజకవర్గంలో సాగుతుండడంతె అల్లరిమూకలు ఎవరైనా గొడవలకు దిగుతారా అనే ఆందోళన కూడా కొందరిలో ఉంది. ఇరువురు అక్కచెల్లెళ్లు కడప పార్లమెంట్ స్థానం గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. కడప పార్లమెంట్ పరిధిలో సాగుతున్న యాత్ర ఒక లెక్క అయితే.. పులివెందుల నియోజకవర్గంలో సాగుతున్న బస్సుయాత్ర మరో లెక్క. వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిట్టింగ్ ఎంపీ అవినాశ్‌రెడ్డిది, సీబీఐ నుంచి ఆయనను కాపాడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిది, కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలది, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీతది ఒకే నియోజకవర్గం కావడం విశేషం.

బస్సు యాత్ర ఇలా సాగుతుంది

రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు, కడప పార్లమెంట్ అభ్యర్థి షర్మిల శుక్రవారం ఇడుపులపాయ నుంచి 11గంటలకు బయలుదేరి 12గంటల ప్రాంతంలో వేంపల్లె సభలో ప్రసంగించనున్నారు. 12:25గంటలకు వేముల మీదుగా బస్సుయాత్ర కొనసాగించి మాట్లాడనున్నారు. అనంతరం పులివెందులలో 4 గంటల వరకు ఉండనున్నారు. అక్కడి నుంచి 4:45గంటలకు లింగాలలో, 6:00గంటలకు సింహాద్రిపురంలో బస్సుయాత్ర కొనసాగించి అక్కడ ప్రసంగించనున్నారు. రాత్రి 9గంటల ప్రాంతంలో పులివెందులలోని పూలంగళ్ల సర్కిల్‌లో ఏర్పాటుచేసిన సభలో వైఎస్ షర్మిల పాల్గొననున్నట్లు డీసీసీ ప్రెసిడెంట్ గుండ్లకుంట శ్రీరాములు తెలిపారు. శనివారం ప్రొద్దుటూరులో బస్సుయాత్ర ఉంటుందన్నారు.

పులివెందుల నియోజకవర్గంలో
డాక్టర్లు, నాయకులను కలిసిన డాక్టర్ సునీత

పులివెందుల, ఏప్రిల్ 11: దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత పులివెందుల నియోజకవర్గంలో పలువురు డాక్టర్లు, నాయకులను గురువారం కలిశారు. గురువారం ఉదయం నుంచి సింహాద్రిపురం మండలంలో అన్ని గ్రామాలకు వెళ్లి అక్కడి నాయకులను కలిసి పీసీసీ అధ్యక్షురాలు షర్మిల బస్సు యాత్రపైన, పార్లమెంట్‌కు పోటీచేస్తున్న విషయంపై మద్దతు కోరారు. సింహాద్రిపురం, బలపనూరు, బిదినంచెర్ల, హిమకుంట్లతో పాటు పలు గ్రామాలలో నాయకులను కలిశారు. అలాగే పులివందుల పట్టణంలో ఉన్న అందరు డాక్టర్లను కలిసినట్లు సునీత ఆంధ్రజ్యోతికి తెలిపారు. అన్ని వర్గాల నాయకులను కలుస్తూ వారి మద్దతు కోరుతూ ముందుకు సాగుతున్నట్లు ఆమె వివరించారు.

నమ్మించి మోసగించడం జగన్ నైజం

- ఈ ఎన్నికల్లో ప్రజలు మోసపోవద్దు : తులసిరెడ్డి

వేంపల్లె, ఏప్రిల్ 11: ప్రజలను నమ్మించి మోసగించడం జగన్ నైజమని మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు చెప్పింది ఒకటి, అధికారంలోకి వచ్చాక చేస్తున్నది మరొకటి అన్నారు. రైతులను, రైతు కూలీలను, మహిళలను, మందుబాబులను, ఉద్యోగులను, నిరుద్యోగులను, సర్పంచులను, కాంట్రాక్టర్లను, అగ్రిగోల్డ్ బాధితులను.. ఇలా సమాజంలోని అన్ని వర్గాల వారిని జగన్ నమ్మించి మోసగించాడని అన్నారు. రైతు భరోసా కింద ప్రతి ఏడాది ప్రతి రైతు కుటుంబానికి రూ.12,500 ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక అందులో రూ.5వేలు కోత కోశారన్నారు. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేసి ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తానని చెప్పి చేతులు పైకెత్తాడన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగిని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటుచేస్తానని చెప్పి చివరకు సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా ఏర్పాటు చేయలేదన్నారు. దశలవారీగా మద్యనిషేధాన్ని అమలు చేస్తానని చెప్పి మద్యనిషాను ప్రవేశపెట్టి మహిళలను మోసం చేశాడన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని కేంద్రం చేతిలో కీలుబొమ్మ అయ్యాడన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని మోసం చేశాడని, 2.30లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాని నిరుద్యోగ యువతను మోసగించాడన్నారు. కరెంటు చార్జీలు పెంచనని ఎనిమిదిసార్లు పెంచాడన్నారు. పెట్రోల్, డీజల్ ధరలు పెంచాడన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలను మరొకసారి నమ్మించి అధికారంలోకి రావాలని జగన్ కుటిల ప్రయత్నం చేస్తున్నాడన్నారు. జగన్ మాటలను నమ్మి మోసపోవద్దని తులసిరెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న
హోంగార్డుపై చర్యలు

పులివెందుల టౌన్, ఏప్రిల్ 11: పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన హోంగార్డు మంజుల నాగమునీంద్ర ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లు మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదుపై సీఐ శంకర్‌రెడ్డి కేసు నమోదు చేసినట్లు పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు. డీఎస్పీ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ (ఎంసీసీ టీం) ఇచ్చిన ఫిర్యాదుపై హోంగార్డుపైన కేసు నమోదు చేసి పై అధికారులకు నివేదిక పంపినట్లు తెలియజేశారు. పట్టణంలో వైసీపీ తరఫున ప్రచారంలో హోంగార్డు పాల్గొన్నాడన్నారు. అన్నమయ్య జిల్లాలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వం ద్వారా జీతం పొందుతున్న ప్రతి ఉద్యోగి ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని లేకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా.. హోంగార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయం ఆంధ్రజ్యోతి వెలుగులోకి తేవడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు.

నేడు కోయిల్ ఆల్వార్ తిరుమంజనం




ఒంటిమిట్ట, ఏప్రిల్ 11: కోదండరాముడి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో కోయిల్ ఆల్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నారు. ఈనెల 17 నుంచి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. శుక్రవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలుపుతారు. అనంతరం ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీ గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. కాగా ఆలయంలో శనివారం ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ అత్యంత వైభవంగా జరిగే సీతారాముల కల్యాణంలో ఈ పసుపును వినియోగిస్తారు.

నేడు టీటీడీ ఈవో రాక

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు టీటీడీ ఈవో ధర్మారెడ్డి శుక్రవారం ఉదయం కల్యాణ వేదిక ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఈనెల 17 నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కల్యాణోత్సవ ఏర్పాట్లపై అధికారులతో చర్చించనున్నారు.

వైభవంగా బలిజపల్లె గంగమ్మ జాతర

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు



రాజంపేట టౌన్, ఏప్రిల్ 11 : రాజంపేట పట్టణం బలిజపల్లె గంగమ్మ జాతర గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. పట్టణ సీఐ మద్దయ్య ఆచారి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. భక్తుల కోసం దాతలు చలివేంద్రాలు, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.


జాతరలో పాల్గొన్న అశేష భక్తజనం

చెరువులో కాలు జారి పడి బాలిక మృతి

పెద్దతిప్పసముద్రం, ఏప్రిల్ 11: చెరువులో బట్టలు ఉతికేందుకు వెళ్లి కాలు జారి పడి ఒక బాలిక మృతి చెందిన సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో గురువారం జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు... మండలంలోని రాపూరివాండ్లపల్లె పంచాయతీ ఉప్పరవారిపల్లెకు చెందిన ఇమ్మానుయేల్, శివకుమారిలకు లియోనా (12), నక్షత్ర పిల్లలు ఉన్నారు. ఇమ్మానుయేల్ వ్యవసాయ కూలీ, శివకుమారి ఆశావర్కర్‌గా పని చేస్తున్నారు. ఇటీవల ఇమ్మానుయేల్‌కు రోడ్డు ప్రమాదం జరగడంతో భార్యతో కలిసి ఆసుపత్రిలో ఉన్నారు. గురువారం ఇమ్మానుయేల్ సోదరి ప్రేమలతతో కలసి పిల్లలు పక్కనే ఉన్న చెరువులోకి బట్టలు ఉతికేందుకు వెళ్లారు. లియోనా ప్రమాదవశాత్తు చెరువులోకి జారిపడడంతో పక్కనే ఉన్న నక్షత్ర కాపాడే ప్రయత్నం చేయగా ఆ అమ్మాయి కూడా చెరువులో పడిపోయింది. వెంటనే వారిని కాపాడే ప్రయత్నంలో వారి అత్త లియోనాను బయటికి తీసింది. అప్పటికే నీరు అధికంగా తాగేయడంతో లియోనా మృతి చెందింది. నక్షత్రను కాపాడే ప్రయత్నంలో ప్రేమలత కూడా చెరువులో పడిపోయింది. గమనించిన గ్రామస్తులు ప్రేమలతను, నక్షత్రను కాపాడి బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రేమలత పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి తరలించారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

- వెల్లివిరిసిన మతసామరస్యం



బిల్టప్ సర్కిల్ వద్ద ఈద్గా మైదానంలో ఆధ్యాత్మిక సందేశం ఇస్తున్న మత గురువు న్యాయతుల్లా.. పాల్గొన్న ముస్లింలు

కడప (కల్చరల్), ఏప్రిల్ 11: రంజాన్ పర్వదినాన్ని గురువారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం వేకువజాము నుంచే కడప నగరంలో కోలాహలం నెలకొంది. అన్ని ఈద్గా మైదానాల వద్ద పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మత పెద్దలు తమ దివ్య సందేశాన్ని అందించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మురాదియ, బిల్టప్ ఈద్గాలలో

అలంఖాన్‌పల్లెలోని దండు సమీపంలో ఉన్న మురాదియ షాహి ఈద్గాలో ఉదయం 10-45 గంటలకు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ముస్లింలు ప్రార్థనలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మత గురువు అక్మల్ పీరా పండుగ గురించి ఆధ్యాత్మిక సందేశం చేశారు. భగవంతుడు చూపిన మార్గంలో నడచి ఇతరులకు మేలు చేయకపోయినా పర్వాలేదు కానీ కీడు మాత్రం తలపెట్టవద్దని సూచించారు. అలాగే నగర బిల్టప్ సమీప ఈద్గాలో మత గురువులు, రాజకీయ ప్రముఖులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ మేరకు మత గురువు న్యాయతుల్లా దైవ సందేశం ఇచ్చారు. మతాలు, కులాలు వేరైనా దైవం ఒక్కరే అని, ప్రతీ ఒక్కరూ ఆ భగవంతుడు చూపిన సన్మార్గంలో నడచి సమాజ హితానికి దోహదపడాలన్నారు. కార్యక్రమంలో పెద్ద దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుసేని, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, అమీర్‌బాబు, సలావుద్దీన్, నజీర్‌అహ్మద్, ఎండీహెచ్ గ్రూప్ అధినేత ఎండీ నవీద్, తదితరులు పాల్గొని నమాజు చేశారు. తదుపరి పరస్పర అభినందనలు తెలుపుకున్నారు.


దండు వద్ద మురాదియ షాహి ఈద్గాలో ఆధ్యాత్మిక సందేశం ఇస్తున్న మత గురువు అక్మల్ పీరా


ఈద్గా మైదానంలో శ్రీనివాసరెడ్డి, అమీర్‌బాబు ఆలింగనం

'మండే' వేసవి... బీకేర్ ఫుల్

- అజాగ్రత్తగా ఉంటే తప్పదు ముప్పు
- పొంచి ఉన్న అగ్నిప్రమాదాలు
- జాగ్రత్తలు తప్పక పాటించాలి
- లేకపోతే ఆస్తి, ప్రాణ నష్టం తప్పదు

కడప (క్రైం), ఏప్రిల్ 11: రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. ప్రచండ భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి, ఏప్రిల్ నెలల్లోనే చెమటలు కక్కిస్తున్న ఎండలు మరింత ముదిరే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. ఇకపోతే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. నగరాలు, పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో అగ్ని ప్రమాదాల భయం వెంటాడుతుంది. వేసవికాలంలో రోజూ ఏదోక ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అగ్ని ప్రమాదాలకు గురై పలువురు ఆస్తి, ప్రాణనష్టాలకు గురైన సంఘటనలు జిల్లాలో చోటు చేసుకున్నాయి.



మంటలను అర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది (ఫైల్‌ఫొటోలు)

అగ్ని ప్రమాదాలు ఎక్కువగా వేసవి కాలంలోనే జరుగుతుంటాయి. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై ప్రజలకు అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలపై పలు జాగ్రత్తలు చేస్తున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో బోద కొట్టాలలో ఎక్కువ శాతం నివాసాలు ఉండేవారు. ప్రస్తుతం బోద కొట్టాలు కాకుండా మిద్దెలు, భవనాల్లో నివాసం ఉంటున్నారు. అయినా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, ఇతర కారణాలతో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వేసవి కాలం కావడంతో నీటి సమ స్య కూడా కొన్ని ప్రాంతాల్లో తీవ్రంగా ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో ఫైర్ కేంద్రాల్లో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లావ్యాప్తంగా అగ్నిమాపక శాఖలో సిబ్బంది కొరత ఉంది. కొంత మంది వ్యాపారులు, అపార్ట్‌మెంటు నిర్వాహకులు, స్కూళ్లు, ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక పరికరాలు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ అగ్నిమాపకశాఖ అధికారులు సూచనలు, జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు.

అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు ఇలా..

- గృహాలు, వంటిల్లులో వంటింటి కింది, పై భాగాల్లో గాలి, వెలుతురు వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల గ్యాస్‌లీకైనా ఎటువంటి ప్రమా దం ఉండదు. ఎల్‌పీజీ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటరు వాల్వ్ ఆఫ్ చేయాలి. మండుతున్న కిరోసిన్ స్టవ్‌లో కిరోసిన్ పోయకూడదు. చిన్నపిల్లలకు దగ్గరగా అగ్గిపెట్టెలు, మండే వస్తువులను ఉంచకుండా దూరంగా పెట్టాలి.
- వంటగదిలో కిరోసిన్, పెట్రోలు, అదనపు సిలిండరు ఉంచకూడదు.
- వంట నూనె మండినప్పుడు దానిపై గోధుమ పిండి కానీ, రాగి పిండి,వంట సోడా చల్లితే మంచిది. ఎక్కువ రోజులు ఊర్లకు వెళ్లేటప్పుడు కరెంటు మెయిన్ ఆఫ్ చేయాలి.

గ్రామీణ ప్రాంతాల్లో....

- పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే వాములుగా వేయాలి. గడ్డివాములు నివాస గృహాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవడం మంచిది.



- గడ్డివాములను గాలికి వాట ంగా నిర్మించాలి. గుడిసె గుడిసెకు కనీసం దూరంలో ఏర్పాటు చేసుకోవాలి.
- పందిళ్ల చుట్టూ కనీసం 45 మీటర్లను ఉండేలా జాగ్రత్తపడాలి.
- అతుకుల విద్యుత్ వైరును పందిరికి తగిలించడం ప్రమాదకరం.

గోదాములు, గిడ్డంగుల్లో...

- స్టాకును స్లీపర్‌పై మాత్రమే నిర్వహించాలి. నిల్వల మధ్యలో గ్యాంగేవు, క్రాస్ వేరు, తగినంత నీరు ఇతర అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకుని... అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించాలి.
- వస్తువుల ఎగుమతి, దిగుమతి ట్రక్కులు, ఇతర వాహనాల ఇంజన్లు ఫ్లేమ్‌ప్రూవ్ మోటరు స్పార్క్ ఉపయోగించాలి. పరిశ్రమల్లో అగ్నిప్రమా దాలను అరికట్టడానికి సరిపడే నీటిని ఫిక్స్‌డ్ విషర్స్ నిబంధనల మేరకు నిల్వ చేసుకోవాలి.

ఇతర జాగ్రత్తలు

- మీ దుస్తులకు నిప్పుఅంటుకుంటే దొర్లాడి దుప్పటి చుట్టుకోవాలి.
- మంటలు వస్తున్న గదుల్లో మో చేతులు, మోకాళ్లతో పాకుతూ బయటికి రావాలి.
- ముక్కు, నోటికి అడ్డంగా తడి గుడ్డ పెట్టుకుని పీల్చడం ద్వారా పొగ లోపలికి పోకుండా ఉంటుంది.
- అగ్నిని పుట్టించే పదార్థాలను దూరంగా ఉంచాలి.
- అగ్నిప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ సిబ్బందికి ఫోను చేసి అగ్నిప్రమాదాలపై సమాచారం ఇవ్వాలి.

జ్యోతిరావుపూలే మార్గం ఆదర్శనీయం



పూలేచిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ చింతా సుధాకర్

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 11: అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడంలో జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్ తెలిపారు. గురువారం పూలే జయంతిని పురస్కరించుకుని వైవీయూలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళుల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని మనందరం జ్యోతి బాపూలే వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. పూలే ఆయన సతీమణితో కలిసి బాలికల విద్యకు, మహిళల అభ్యున్నతికి, అనేక సంస్కరణలకు మూలాలుగా నిలిచారని కీర్తించారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసరు వైపీ వెంకటసుబ్బయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘునాధరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుడు మహాత్మజ్యోతి రావు పూలే



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఆర్‌ఓ

రాయచోటి (కలెక్టరేట్), ఏప్రిల్ 11: అనగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మజ్యోతిరావు పూలే అని డిఆర్‌ఓ సత్యనారాయణ అన్నారు. గురువారం జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని మహాత్మజ్యోతి రావ్ పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మహ త్మజ్యోతి రావ్ కులవివక్షతపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సందప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పొగాకు గోడౌన్ దగ్ధం

- దాదాపు రూ.25 లక్షలు ఆస్తినష్టం



మంటలను ఆర్పుతున్న స్థానికులు

ఖాజీపేట, ఏప్రిల్ 11: మండల పరిధిలోని ముస్లిం కాలనీ సమీపంలో పొగాకు గోడౌన్‌లో షార్ట్‌సర్క్యూట్ జరిగి పొగాకు దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే... రంజాన్ పండుగ సందర్భంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ జరిగి షేక్ ఫయాజ్ గోడౌన్‌లో పూర్తిగా మిషన్లు, పొగాకు దగ్ధమైంది. చుట్టుపక్కల వారు గమనించి సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే వచ్చి గోడౌన్ ఓపెన్ చేయగా అప్పటికే సగానికి పైగా పొగాకు కాలిపోయింది. అనంతరం మైదుకూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికీ జరగరాని నష్టం జరిగింది. సుమారు రూ.25 లక్షలు నష్టం వాటిల్లిందని యజమాని తెలిపారు.

రూ. 3,48,500 నగదు సీజ్

కొండాపురం, ఏప్రిల్ 11: జిల్లా సరిహద్దుల్లోని కె.సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్ద గురువారం సాయింత్రం పోలీసులు రూ. 3,48,500 లక్షల నగదు సీజ్ చేశారు. తాళ్రప్రొద్దుటూరు ఎస్‌ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ నగదును స్వాధీనపరచుకున్నారు. చిత్తూరు నుండి తాడిపత్రికి కారులో గణేష్ అనే వ్యక్తి నగదు తీసుకెళుతుండగా, అతని నుంచి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించి సరైన ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ నగదును ఐటీ అధికారులకు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు

టీడీపీ ప్రచార రథంపై దాడి



కడప (క్రైం), ఏప్రిల్ 11: కడప నగరం మాసాపేటలో ఉన్న టీడీపీ ప్రచార రథంపై ఓ వ్యక్తి రాయిని విసిరివేడంతో వాహనంపై ఉన్న డిజిటల్ లైట్ ధ్వంసమైంది. దీంతో వాహన డ్రైవర్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీని వాసరెడ్డికి ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరెడ్డితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి మా ధవీరెడ్డి అక్కడికి చేరుకుని వాహనాన్ని పరిశీలించారు. ఈ మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

భారీగా కర్ణాటక మద్యం పట్టివేత

ములకలచెరువు, ఏప్రిల్ 11: ములకలచెరువు మండలంలో గురువారం దాడులు నిర్వహించి భారీగా కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తిప్పేస్వామి తెలిపారు. చౌడసముద్రం పంచాయతీ గుత్తావారిపల్లెలో రెండు సంచుల్లో ఉన్న కర్ణాటక మద్యం ప్యాకెట్లు పట్టుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బుక్కేకృష్ణానాయక్(47)ను అరెస్టు చేసి 280 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.14,647 ఉంటుందని పేర్కొన్నారు.

పుష్పపల్లకిలో ఊరేగిన రేణుకా అమ్మవారు

ములకలచెరువు, ఏప్రిల్ 11: మండలంలోని దేవళ చెరువు పంచాయతీ యర్రం రెడ్డిగారిపల్లెలో వెల సిన రేణుకా యల్లమ్మ అమ్మవారు గురువారం పుష్ప పల్లకిలో ఊరేగా రు. తిరుణాల ఉత్సవాల్లో భాగంగా బుధ, గురువారాలు అమ్మవారి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. విద్యుద్దీపాలకరణతో బళ్ళారి డప్పు లు, పండరీ భజనలు, పిల్లనగ్రోవి, కోలాటాలు, బాణా సంచా పేలుళ్ళ మధ్య అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని యర్రంరెడ్డిగారిపల్లె, మావళ్ళవారిపల్లె గ్రామాల్లో ఊరేగించారు. గురువారం మధ్యాహ్నంతో ఊరేగింపు ముగిసింది. దీంతో మూడు రోజులుగా జరుగుతున్న అమ్మవారి తిరు ణాల ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారికి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జ్యోతి ఉత్సవంలో లడ్డు, చీరలు వేలం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 11: స్థానిక నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వ రీదేవి జ్యోతిఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారి లడ్డు, చీరలు వేలం నిర్వహించారు. ఆలయకమిటీ అధ్యక్షుడు ఉప్పురామచంద్ర, కార్య దర్శి గుండ్లపల్లె ప్రభాకర్, ట్రెజరర్ లోకేష్ ఆధ్వర్యంలో లడ్డు రూ. 9 వేలు వేలంపాటలో ధర పలికింది. అమ్మవారికి సమర్పించిన చీరలను వేలం నిర్వహించారు. అమ్మవారి జ్యోతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా అమ్మవారిని భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొని అమ్మవారి చీరలను వేలంపాటలో దక్కించు కున్నారు.

17న సీతారాముల కల్యాణం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 11: స్థానిక వరాలాంజనేయస్వామి ఆలయం లో ఈనెల 17న సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు. ఈనెల 15 నుంచి 17వరకు శ్రీరామనవమి మహోత్సవాలు అత్యంతవైభవంగా నిర్వహిస్తునట్లు ఆలయకమిటీ సభ్యులు గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు.

అస్తవ్యస్త జిల్లాల విభజనతో తీవ్ర నష్టం

- ఒక్క చాన్స్ పేరిట వచ్చిన జగన్‌తో రాష్ట్రం అధోగతి
- మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి



మేధావుల సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

రాజంపేట, ఏప్రిల్ 11: రాష్ట్ర విభజన వల్ల తీవ్రంగా నష్టపోయామని, అస్తవ్యస్త జిల్లాల విభజనతో ఎంతో నష్టం జరిగిపోయిందని, దీనిపై ప్రజల్లో చాలా బాధ ఉందని, దానికి అనుగుణంగా చర్యలు చేపట్టడానికి తనవంతు కృషి చేస్తానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి రాజంపేట బీజేపీ పార్లమెంటు కార్యాలయంలో పార్టీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ ఆధ్వర్యంలో జరిగిన మేధావుల సభలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విభజనకు ముందు ఉన్న జిల్లాలంటేనే అందరూ ఇష్టపడుతున్నారని, తన అభిప్రాయం కూడా ఇదే అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ పేరిట అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అదోగతిపాలు చేశాడన్నారు. తనవల్లే రాష్ట్ర విభజన జరిగిందనడం, తానే జగన్‌మోహన్‌రెడ్డిని అరెస్టు చేయించానని పేర్కొనడం దుర్మార్గమన్నారు. ఆయన అవినీతి కేసులపై న్యాయస్థానం తీర్పు ఉంటుంది తప్ప తన ప్రమేయం ఏం ఉంటుందన్నారు. చట్టాలకు లోబడి అరెస్టులు జరుగుతాయని ముఖ్యమంత్రికి తెలిసి అరెస్టులు జరగవన్నారు. రాజంపేట ప్రస్తుత పార్లమెంటు అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఆయన తండ్రి ఇరువురు ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. తాను ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా వారి అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఇక్కడ పాల్గొన్న మేధావులందరూ కూటమి ఉద్దేశ్యాన్ని గమనించి అందరూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పలువురు న్యాయవాదులు, డాక్టర్లు, ప్రముఖులు మాట్లాడుతూ రాజంపేటకు జరిగిన అన్యాయంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజంపేట జిల్లా కేంద్రం కావడం అటుంచి ఉన్న వనరులను కూడా తరలించుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది సింగంశెట్టి రవీంద్ర, నాగా సుధాకర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాసరుద్దీన్, కరుణాకర్‌రాజు, శోభ, రామచంద్రనాయుడు, లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధాకర్, బాలరాజు, జయచంద్ర తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది హనుమంతునాయుడు, ఆడిటర్‌మురళీ కృష్ణ, షబ్బీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రైలుకింద పడి వ్యక్తి దుర్మరణం

కడప (క్రైం), ఏప్రిల్ 11: కడప నగరంలోని రైల్వేస్టేషన్ యార్డు వద్ద కడప టౌన్‌కు చెందిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ జ్ఞానగిరి వెంకటసుబ్బయ్య (72) అనే వ్యక్తి రైలుకింద పడి మృతి చెందాడు. కడప రైల్వే ఎస్‌ఐ వివరాల మేరకు.. వెంకటసుబ్బయ్య గురువారం ఉదయం 10.55 గంటల సమయంలో అంగడివీధి నుంచి కడప టౌన్‌లోకి నడుచుకుంటూ వెళుతుండగా రైల్వే స్టేషన్ యార్డు వద్ద గుర్తు తెలియని రైలు కింద పడి మృతి చెందాడు. సంఘటనలో తల, మొండెం వేరు పడ్డాయి. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు అక్కడకి చేరుకుని మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసినట్లు రైల్వే ఎస్‌ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ అన్నదమ్ములు మృతి

ముద్దనూరు ఏప్రిల్ 11: మండల పరిధి ఎర్రగుంట్ల రోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో బుధవారం కారు, బైకు ఢీకొన్న సంఘటనలో అన్నదమ్ములు గాయపడిన విషయం తెలిసిందే. సింహాద్రిపురం టౌన్‌కు చెందిన శశిధర్‌రెడ్డి (30), జగదీశ్వరరెడ్డి(28) ఇరువురు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతదేహాలకు ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చెన్నూరు, ఏప్రిల్ 11: మండలంలోని బలసింగాయపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఇసుక క్వారీ ఉన్న ప్రాంతానికి వెళ్లి ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రెవెన్యూ కార్యాలయానికి అప్పగించారు.

పక్కాప్లాన్‌తో హత్య

- వివాహేతర సంబంధమే కారణం



హత్య చేసిన నిందితులతో డీఎస్పీ యశ్వంత్, సీఐ ఈశ్వరయ్య

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 11: ఎర్రగుంట్ల దర్గాబజార్ శాంతినగర్‌కు చెందిన గోగుల రాంబాబు(30)ను అతని భార్య మాధవి ప్రియుడితో కలిసి పక్కాప్లాన్‌తో హత్య చేసినట్లు జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్, ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్యలు తెలిపారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎర్రగుంట్ల శాంతినగర్ దర్గా బజార్‌కు చెందిన రాంబాబు భార్య మాధవి ముద్దనూరుటౌన్‌కు చెందిన భరత్‌బాబుతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇది తెలిసిన రాంబాబు మాధవీని తీవ్రంగా మందలించాడు. దీంతో ఆమె ప్రియుడు భరత్‌బాబుకు విషయం తెలిపి తమకు అడ్డుగా ఉన్న రాంబాబును తొలగించు కునేందుకు కుట్రపన్నారు. ఇందుకోసం రాంబాబు పేరుమీద ఎస్‌బీఐలో రూ.20లక్షలకు ప్రమాదబీమాను పాలసీ కట్టారు. ఏప్రిల్ 2వ తేదీ అర్ధరాత్రి 8.30 గంటల ప్రాంతంలో మద్యం సేవించేందుకు నిడుజువ్వి దగ్గరకు భరత్ తనకు సహాయంగా కిరణ్ కుమార్, పసుపల మునయ్య, బెల్లంకొండ చిన్నరాజలతో కలిసి రాంబాబును తీసుకెళ్లాడు. అక్కడ రాంబాబు గొంతును టవల్‌తో బిగించి, తలపై రాడ్డుతో కొట్టి చంపారు. మృతదేహన్ని రోడ్‌సైడ్ పడవేశారు. పక్కనే మోటార్‌సైకిల్‌ను పడేసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. అలాగే ప్రమాద బీమా డబ్బులను అందరూ కలిసి పంచుకునేందుకు ప్లాన్ వేశారు. అయితే ఈ విషయాన్ని చాకచక్యంగా పసిగట్టిన పోలీసులు ముందుగా అనుమానస్పద మృతిగా కేసునమోదు చేశారు. పూర్తి స్థాయిలో విచారించి అసలు నిజాలను బయటకు లాగారు. గాజుల భరత్‌బాబు, గోగుల మాధవి, మాధవి తల్లి లక్ష్మీదేవి, కిరణ్‌కుమార్, మునయ్య, చిన్నరాజలను గురువారం అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచినట్లు డీయస్పీ, సీఐలు పేర్కొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం

వాల్మీకిపురం, ఏప్రిల్ 11: వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథం కార్యసిద్ధి అభయాంజనేయస్వామి సమూహ దేవాలయంలో కృతికా నక్షత్రం సందర్భంగా గురువారం వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మ ణ్యస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని కళ్యాణ మండపంలో షిరిడీ సాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు శాస్త్రో క్తంగా వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యస్వామి వారిని కళ్యాణ వేదికపై ముస్తాబు చేసి కల్యాణోత్సవం భక్తిశద్దలతో నిర్వహించారు. ఆలయంలోని సుబ్రహ్మ ణ్యస్వామి, కార్యసిద్ధి అభయాంజనేయస్వామి, సిద్ది గణపతి, ధ్యాన షిరిడీసాయిబాబా, శనేశ్వ రస్వామి, లింగోద్భవ మహాశివున్ని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ట్రస్టు ప్రతినిధులు వసంతమ్మ, కోమల, శశికళ, రాధమ్మ, అరుణ, వెంకటేష్ పాల్గొన్నారు.

సింహప్రభ వాహనంపై చౌడేశ్వరిదేవి

కలకడ, ఏప్రిల్ 11: కలకడ మండలం కోనలో వెలసిన చౌడేశ్వరి ఉత్సవాలలో భాగంగా తొగటవీర క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో అమ్మ వారు సింహప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పుష్పపల్లకిని రంగురంగుల దీపాలతో అలంకరించారు. జ్యోతుల ఊరేగింపు, మంగళ వాయిద్యాలు, కేరళ చండీమేళం, కాట్పాడి వారి బాణసంచా, యువకుల కేరింతలతో కోలాహలంగా అమ్మవారిని ఊరేగిం చారు. కోనతో పాటు ప్రక్క గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శిం చుకున్నారు. గ్రామానికి చెందిన యువకుడు లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే... డబులింజన్ సర్కార్‌కు ఓటేయండి

- టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి



తిప్పలూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆదినారాయణరెడ్డి, పక్కన భూపేష్‌రెడ్డి

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 11: రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ డబుల్‌ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రావాల్సిందేనని టీడీపీ ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డిలు పేర్కొన్నారు. తిప్పలూరులోని ఏకేఆర్ కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం ఎన్డీయే ఎర్రగుంట్ల మండల కూటమి పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్డీయే ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని దోచేశాడన్నారు. ఇంటిపన్ను, చెత్తపన్ను, విద్యుత్‌పన్ను, ఇలా అన్ని రకాల పన్నులు వేసి ప్రజల నడ్డివిరచారన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డి ఏ రోజు కూడా జిల్లా సమస్యలు పార్లమెం టులో ప్రస్తావించిన పాపాన పోలేదని విమర్శించారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని కేంద్రం సహాయంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించే సత్తా వున్న నాయకుడన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి సొంత టిప్పర్లు పెట్టి ఇసుకను అక్రమంగా, ట్యాంకర్లను పెట్టుకుని ఫ్లైయాష్‌ను రవాణా చేస్తూ సొంత ఆదాయాన్ని పెంచుకుంటున్నారే తప్ప ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ తన హయాంలో జరిగిన అభివృద్దే తప్ప గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డితోపాటు జగన్‌కు, ఆయన సతీమణి భారతికి కూడా భాగస్వామ్యవుందని ఆరోపించారు. త్వరలో ఆ విషయాలు కూడా బయటికి వస్తాయన్నారు. సొంత చెల్లెళ్లు ఊరూరా తిరిగి వివేకానందరెడ్డి హత్యకేసు, జగన్ అవినీతి గురించి చెబుతు న్నారని.. ఇప్పటికైనా ప్రజలు తెలుసుకుని అభివృద్ధి చేసే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు ఓట్లేయాలని కోరారు. ఎమ్మెల్యే కమిషన్ల కోసం కక్కుర్తి పడి తన హయాంలో మంజూరు చేయించిన రూ.110 కోట్ల గండికోట తాగు నీటి స్కీంను కూడా తుంగలో తొక్కారన్నారు. ఎమ్మెల్యేగాని, ఎంపిగాని నియోజవర్గానికి చేసిందేమీలేదన్నారు.

మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ తాము ఎవరి జోలికి వెళ్లమని.. అలాగని తమ జోలికి వస్తే ఊరుకునే ప్రశక్తేలేదన్నారు. టీడీపీ, బీజేపీ జనసేన ఇన్‌చార్జి జగదీష్, కార్యకర్తలు, నాయ కులు, మండల ఇన్‌చార్జి జయరామిరెడ్డి, సి.రామాంజి ల్‌రెడ్డి, సి.శివనారాయణరెడ్డి, రాజేష్‌రెడ్డి, బీజేపీ మండల ఇన్‌చార్జి జగన్ మోహన్‌రెడ్డి, టీడీపీ మండల ఇన్‌చార్జి మోహన్‌రెడ్డి, టౌన్ ఇన్‌చార్జి సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అల్లా బాటలో అందరూ నడవాలి

భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినం

చెన్నూరు, ఏప్రిల్ 11 : అల్లా బాటలో అందరూ నడవాలని చెన్నూరు ఖిలామసీదు మత గురువు మహ్మద్ రఫి అన్నారు. గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకుని ఖిల్లా షాహి మసీదుతో పాటు కొండపేట, ముండ్లపల్లె, రామనపల్లె, నజీర్‌బేగ్‌పల్లె గ్రామాల్లోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా చెన్నూరు ఖిల్లా మసీదు గురువు మాట్లాడుతూ అల్లా మానవళికి ఎన్నో సందేశాలు ఇచ్చారని, ప్రతి ఒక్కరినీ సోదరభావంతో చూడడం, అందరికీ పట్ల ఆత్మీయ అనురాగాలు పంచడం వాటి సారాంశమన్నారు. పండుగ దినాల్లో పేదలకు ఫిత్రా పంపిణీ చేయడం, ఐదు పూటలా నమాజు చేయడం.. ఇదీ అల్లా ఇచ్చిన గొప్ప సందేశమన్నారు. సన్మార్గంలో నడుచుకొని అల్లా ఆశీస్సులు పొంది ఆయన కృపకు పాత్రులు కావాలన్నారు.

సింహాద్రిపురంలో...

ఈద్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిమ్ మత పెద్దలు ముల్లా వలి, మహమ్మద్ రఫీ, ముల్లా నాగూర్‌లు రంజాన్ పర్వదిన విశేషాలు, రంజాన్ సందర్భంగా నిరుపేదలకు చేయాల్సిన దానధర్మాలపై వివరించారు. గురిజాల మసీదులో మత పెద్ద మజుబూర్ రహిమాన్ ముసింలచే ప్రత్యేక ప్రార్థనలు చేయించారు.



చెన్నూరు ఖిల్లా మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు... సింహాద్రిపురంలో ముస్లింల ప్రార్థనలు

కమలాపురంలో...

ముస్లింలు కొత్తబట్టలు ధరించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. కమలాపురం చిన్నచెప్పలి, పెద్దచెప్పలి, పందిళ్లపల్లి తదితర గ్రామాల్లో ఈద్గా ఆవరణంలో రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో 41వ రోజు ఉపవాస దీక్ష చేపట్టి అల్లా ఆశీస్సులు పొందారన్నారు.

రంజాన్ విందులో పుత్తా

టీడీపీ నాయకులు ఖాదర్‌బాషా, రెడ్డికీరం ఏర్పాటు చేసిన రంజాన్ విందులో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పాల్గొన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక రంజాన్ తోఫాను రద్దు చేశారని దీని ద్వారా చాలామంది పండుగను జరుపుకోలేని స్థితిలో ఉన్నారని, టీడీపీ అధికారంలోకి రాగానే మళ్లీ రంజాన్ తోఫాను అందజేస్తామన్నారు.

సీకేదిన్నెలో... చింతకొమ్మదిన్నె మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు నెల రోజులు ఉపవాస దీక్షలు చేసి గురువారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ఈద్గాల వద్ద ప్రార్థనలు నిర్వహించి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

వీరపునాయునిపల్లెలో... మండలంలో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రంజాన్ పర్వదినం వేళ ముస్లింలు ఉదయాన్నే ఈద్గాలు, మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేశారు.

సింగారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు



బీజేపీలో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 11: భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ పథకాల రాష్ట్ర కన్వీనర్ సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి సమక్షంలో గురువారం కడప జిల్లా బద్వేలు మండలం చింతలచెరువు పంచాయతీ బయనపల్లి గ్రామంలోని సుమారు 50 వైసీపీ కుటుంబాలవారు బీజేపీలో చేరాయి. ఈ సందర్భంగా సింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దృష్ట్యా పొత్తులో భాగంగా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల బరిలో ఏకమైన సంగతి తెలిసిందేనన్నారు. ఆ మేరకు జిల్లాలోని బద్వేలు, జమ్మలమడుగు అసెంబ్లీ స్థానాలలో బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. వారి గెలుపే ధ్యేయంగా మూడు పార్టీల నాయకత్వం కలిసి ముందుకుసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో బయనపల్లి గ్రామానికి చెందిన ఎన్.సుధాకర్‌రెడ్డి, పి.పెంచలరెడ్డి, వై.మల్లెంకొండయ్య తదితర 50 కుటుంబాల వారు బీజేపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ బద్వేలు అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సంజీవరెడ్డి, గ్రామీణ పట్టణాధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అట్లూరు పట్టణ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు బొమ్మన విజయ్, జిల్లా కార్యదర్శి మహేష్, బీజేపీ సీనియర్ నాయకుడు గురుశేఖర్, టీడీపీ నాయకులు నాగసుబ్బారెడ్డి, బి.వెంకటసుబ్బారెడ్డి, గుర్రపాటి నాగార్జున, చిన్నపరెడ్డి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పన్నులు ఒకేసారి చెల్లించే వారికి 5శాతం రాయితీ

పులివెందుల టౌన్, ఏప్రిల్ 11: పులివెందుల పట్టణంలో ఆస్తిపన్ను, ఖాళీ జాగా పన్నులను ఏప్రిల్ నెలాఖరులోపు ఏకమొత్తంగా చెల్లించే వారికి పన్నుపై 5శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయండి'

పులివెందుల టౌన్, ఏప్రిల్ 11: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి శుక్రవారం నిర్వహించనున్న పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వేంపల్లెలో 10:30గంటలకు, వేములలో 12:30కు బస్సు యాత్ర, అనంతరం పులివెందులలో 4 గంటల వరకు విరామ సమయం ఉంటుందన్నారు. 4:30గంటలకు లింగాల మండల కేంద్రంలో, 5:30గంటలకు సింహాద్రిపురం, పులివెందులలోని 6:30గంటల నుంచి 9 వరకు యాత్ర ఉంటుందన్నారు.

మహిళా విద్యకు మొదటి అడుగు పూలేతోనే

బద్వేలు, ఏప్రిల్ 11: స్త్రీ విద్య కోసం పూనుకుని తన భార్య సావిత్రిబాయిపూలేతోనే దానిని ఆచరణలోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్యే పీఎం.కమలమ్మ కొనియాడారు. గురువారం జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఆమె మాట్లాడారు. చిన్నపరెడ్డి, బద్వేలు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాష, రత్నం పాఠశాల కరస్పాండెంట్ రత్నం, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్, కాంగ్రెస్ నేతలు శ్రీహరి, సుధాకర్‌రెడ్డి, గంగా మస్తాన్, ఖాజా పాల్గొన్నారు. సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సుందరయ్య భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, రామలక్షుమ్మ, ఆదిలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు. మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జ్యోతి రావు పూలే విగ్రహానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయజ్యోతి నివాళులర్పించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్యుతరాజు, బి.కోడూరు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గుర్రప్ప పాల్గొన్నారు.

కులరక్కసిని కూకటివేళ్లతో పెకలించిన ధీరుడు పూలే



పూలే జయంతిలో పాల్గొన్న నాయకులు

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 11: కులరక్కసిని కూకటివేళ్లతో పెకలిచించిన ధీరుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్ యాదవ్ కొనియాడారు. పూలే 198వ జయంతిని పురస్కరించుకుని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాతరిమ్స్ వద్ద గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జయంతి వేడుక నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం ఆపాధ్యక్షుడు కళ్యాసుధాకర్, పస్తం అంజి, అర్ల గంగయ్య, నగర నాయకులు నరసింహం, నరసింహారావు, శ్రీనివాసులు, ఆయిల్ మిల్లు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

రాజా జ్యువెలర్స్ ఆధ్వర్యంలో అన్నదానం

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 11 : జరుగు అహల్యమ్మ వర్ధంతి సందర్భంగా పాత కడపలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజా జ్యువెలర్స్ ప్రొప్రయిటర్ జరుగు రాజశేఖర్‌రెడ్డి, జరుగు వెంకటసుబ్బారెడ్డి, జరుగు విజయకుమార్‌రెడ్డి హాజరై అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద ప్రజలకు తమ తల్లి వర్ధంతి సందర్భంగా అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు.



అన్నదానంలో పాల్గొన్న రాజా జ్యువెలర్స్ ప్రొప్రయిటర్ జరుగు రాజశేఖర్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి

పూలే ఆశయాలను కొనసాగించాలి: మాధవీరెడ్డి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 11 : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి తెలిపారు. గురువారం కడప నగరం టీడీపీ కార్యాయలంలో జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి అణగారినవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుర్రి రెడ్డయ్యయాదవ్, శ్రీనివాసయాదవ్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



కడప నగరంలో ఈద్గా వద్ద ఎండీహెచ్ నవీద్, షేక్ మహ్మద్ బాషాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరెడ్డి

ఘనంగా అవధూతేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో అవధూతేంద్ర స్వామి

కడప (కల్చరల్), ఏప్రిల్ 11: కడప నగరం పాతబస్టాండు వద్ద వెలసిన అవధూతేంద్ర స్వామి జ్ఞాన మందిరం, 46వ ఆరాధన మహోత్సవాలు గురువారం కమిటీ అధ్యక్షుడు జి.వి.రమణ సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4 నుంచి 5 గంటల వరకు స్వామి వారికి రుద్రాభిషేకం చేశారు. 5 గంటల నుంచి స్వామివారు భక్తులకు దర్శనం ప్రారంభించారు. స్వామి వారి భక్తులకు కుర్లి చిన్నసుబ్బరాయుడు, సుబ్బలక్షుమ్మ ఆధ్వర్యంలో సుమారు 4 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర ప్రముఖులు పి.వి.ఎస్. మూర్తి హాజరయ్యారు. సాయంత్రం 7 గంటలకు స్వామివారిని నగర పురవీధులలో ఊరేగించారు. రాత్రి 8 గంటలకు అన్నమయ్య కీర్తనలు, హరికథా కాలక్షేపం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి శేషాద్రి, ట్రెజరర్ చంద్ర, రాజు, శ్రీనివాసులు, పలువురు స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన నృత్యం



పులివెందుల శిల్పారామంలో నృత్యం చేస్తున్న రాజా కళానిలయం బృందం

పులివెందుల టౌన్, ఏప్రిల్ 11: రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం శిల్పారామం నందు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పర్యవేక్షణలో శ్రీరాజాకళానిలయం వారి శిష్య బృందంచే శాస్త్రీయ, జానపదం, సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు సాగాయి. భరతవేదముగ, ఈద్ ముబారక్, ఒక లైలా కోసం, రామయ్య వస్తావయ్య తదితర పాటలకు నృత్యం చేశారు. ముందుగా శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఏఓ సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే: ఎస్టీఎఫ్

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 11 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిబాయిపూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. గురువా ర ం ఎస్టీఎఫ్ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధిపత్య విలువలకు వ్య తిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారిపోసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని తెలిపారు. ఎస్టీఎఫ్ నాయకులు తుపాకుల మురళి, ఆవుల శ్రీనివాసులు, ఎ.రామచంద్ర, మదన్‌రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి టీడీపీని గెలిపించండి

- వైసీపీ నుంచి టీడీపీలోకి 75 కుటుంబాలు చేరిక



పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన యువత



వృద్ధుడిని పరామర్శిస్తున్న పుత్తా చైతన్యరెడ్డి

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 11: మండలంలోని పలు గ్రామాలలో 75 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. గురువారం బసిరెడ్డిపల్లెలో గజ్జల మదన్‌మోహన్‌రెడ్డి, తులసీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో 55 కుటుంబాలు, ఉరుటూరు గ్రామంలో 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరగా వీరికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కండువా వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. అనంతరం యువనాయకుడు చైతన్యరెడ్డితో కలిసి పుత్తా నరసింహారెడ్డి తలపనూరు, ఉరుటూరులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించండి

చెన్నూరు, ఏప్రిల్ 11 : రాష్ట్రంలో ప్రతి ఇంటా అభివృద్ధి జరగాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, అందుకే టీడీపీని ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సతీమణి పుత్తా సరళమ్మ, కుమార్తె దివ్యశ్రీ అన్నారు. మండలంలోని బలసింగాయపల్లె పంచాయతీలోని దౌలతాపురం, ఎస్సీ రామాపురంకాలనీ, కైలాసగిరికోన, బలసంగాయపల్లె, కనుపర్తి గ్రామాల్లో బాబుతో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ సీనియర్ నేతలు ఎల్.విజయప్రతాప్‌రెడ్డి, లేబాక శివారెడ్డి, ఓ.విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో టీడీపీ నేతలు వెంకటసుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధుసూదన రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓబయ్య, లేబాక నారాయణరెడ్డి, కనుపర్తి టీడీపీ నేతలు రామచంద్రరెడ్డి, రామమూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి

సీకేదిన్నె, ఏప్రిల్ 11: తె లుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అల్లుడు యశ్వంత్‌రెడ్డి కోరారు. చింతకొమ్మదిన్నె మండలం పాపాసాహెబ్‌పేట పంచాయతీలోని బాలుపల్లె, నరసన్నపల్లె, పాపాసాహెబ్ పేట గ్రామాల్లో గురువారం బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి టీడీపీని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు డాక్టర్ క్రిష్ణకిశోర్‌రెడ్డి, సాయినరసింహారెడ్డి, విశ్వనాథరెడ్డి, గోపాల్‌రెడ్డి, నరసింహులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి 20 కుటుంబాలు

కమలాపురం రూరల్, ఏప్రిల్ 11 :మండల పరిధిలోని చదిపిరాళ్ల దళితవాడలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి 20 కుటుంబాలు చేరాయి. కమలాపురం టీడీపీ కార్యాలయంలో స్థానిక నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి వారిని టీడీపీలోకి కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపీతో యువతకు భరోసా కలుగుతుందని నమ్మి చాలా మంది యువత టీడీపీలో చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమన్నారు. చంద్రబాబునాయుడుపై నమ్మకంతో చంద్రబాబుతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని నమ్మి పార్టీలో చేరడం శుభ పరిణామమాన్నరు. మీకందరికీ టీడీపీ అండగా ఉంటుందన్నారు. చంద్రబాబు సీఎం అవుతారని, ఈ ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్, శేఖర్, పుల్లయ్య సుధాకర్, టిల్లు, సుబ్బరాయుడు, మోహన్, నరసింహులు, ప్రసాద్, ఏసోబు, దిలీప్ అశోక్, వెంకటేశ్, ఓబయ్య, సుబ్బరాయుడు, ఓబులేసు, బాబీ, వెంకటరమణ, ప్రభాకర్, చంద్రపాల్, సత్యం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కనుపర్తిలో నిర్వహించిన ప్రచారంలో పుత్తా సరళమ్మ, టీడీపీ నేతలు

పులివెందులలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

- పార్టీలోకి ఆహ్వానించిన పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి

పులివెందుల, ఏప్రిల్ 11: నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో వైసీపీకి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. చక్రాయపేట మండల ఇన్‌చార్జి తాళ్లపల్లె మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మారెళ్లమడక గ్రామానికి చెందిన 20 కుటుంబాలవారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రఘునాథరెడ్డి, కుళాయిరెడ్డి, షమీమ్, మత్తయ్య, జయకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఆంజనేయరెడ్డి, దొరసామి, సాంబశివారెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి పార్టీలో చేరారు.

బీసీల భద్రతే లక్ష్యం

బడుగు బలహీన వర్గాలకే దిక్సూచి, బీసీల భద్రతే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టాన్ని టీడీపీ కూటమి తమ మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందని పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. గురువారం మండల కేంద్రమైన తొండూరులో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. కడప ఎంపీ టీడీపీ కూటమి అభ్యర్థి భూపేష్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అలాగే బీటెక్ రవి సోదరుడు జోగిరెడ్డి, తొండూరు మండల టీడీపీ అధ్యక్షుడు శివమోహన్‌రెడ్డి తొండూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్‌రవి)ని, కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో... పులివెందుల ఎమ్మెల్యేగా తనను గెలిపించండి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్‌రవి) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని గుణకనపల్లె గ్రామంలో ప్రచారం నిర్వహించారు.



వైసీపీ నుంచి టీడీపీలో చేరిన చక్రాయపేట నాయకులతో బీటెక్ రవి

సింగారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరికలు



బీజేపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 11: భారతీయ జనతాపార్టీ కేంద్ర ప్రభుత్వ పథకాల రాష్ట్ర కన్వీనర్ సింగారెడ్డి శ్రీరామచంద్రారెడ్డి సమక్షంలో గురువారం కడప జిల్లా బద్వేలు మండలం చింతలచెరువు పంచాయతీ బయనపల్లిలో సుమారు 50 వైసీపీ కుటుంబాల వారు బీజేపీలో చేరాయి. ఈ సందర్భంగా సింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దృష్ట్యా పొత్తులో భాగంగా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలిసి సార్వత్రిక ఎన్నికల బరిలో ఏకమైన సంగతి తెలిసిందేనన్నారు. ఆ మేరకు జిల్లాలోని బద్వేలు, జమ్మలమడుగు అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. వారి గెలుపే ధ్యేయంగా మూడు పార్టీల నాయకత్వం కలిసి ముందుకుసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో బయనపల్లికి చెందిన ఎస్.సుధాకర్‌రెడ్డి, పి.పెంచలరెడ్డి, వై.మల్లెంకొండయ్య తదితర 50 కుటుంబాల వారు బీజేపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ బద్వేలు అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సంజీవరెడ్డి, గ్రామీణ పట్టణాధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అట్లూరు పట్టణ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు బొమ్మన విజయ్, జిల్లా కార్యదర్శి మహేష్, బీజేపీ సీనియర్ నాయకుడు గురుశేఖర్, టీడీపీ నేతలు నాగసుబ్బారెడ్డి, బి.వెంకటసుబ్బారెడ్డి, గుర్రపాటి నాగార్జున, చిన్నపరెడ్డి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీయేతోనే రాష్ట్రాభివృద్ధి

- దేవగుడి కుటుంబాన్ని ఆదరించండి
- ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సి.ఆదినారాయణరెడ్డి, పక్కనే భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, ఏప్రిల్ 11: ఎన్డీయేతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆదిశగా ఎన్నికల్లో దేవగుడి కుటుంబాన్ని ప్రజలు ఆదరించాలని జమ్మలమడుగు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి అభ్యర్థించారు. గురువారం పట్టణంలోని కోవెలకుంట్ల రోడ్డులో రంగనాథస్వామి కల్యాణ మండపంలో ముద్దనూరు మండలం ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి గతంలో పనిచేశానని, అంతకంటే రెట్టింపుగా జమ్మలమడుగు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా తనను, కడప ఎంపీగా భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని కార్యకర్తల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. గతంలో ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించానని, ఆస్పత్రి అభివృద్ధికి ఎంతో కృషి చేశానని జాబ్ మేళాలు నిర్వహించానని ఆయన వివరించారు. ఈసారి ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బీజేపీ నుంచి తనకు జమ్మలమడుగులో ఎమ్మెల్యేగా, కడప ఎంపీగా భూపేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. జమ్మలమడుగు ప్రాంతం, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రతి ఒక్కరికీ తాను అందుబాటులో ఉంటానని, అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తానని ప్రతి ఒక్కరితో సోదరభావంతో కలిసి ఉంటానని, దేవగుడి కుటుంబాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. కార్యక్రమంలో జనసేన నేత నాగార్జున, టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలి

- సంజీవరాయ స్వామి సన్నిధిలో వరదరాజుల రెడ్డి ప్రచారం
- ప్రొద్దుటూరు టౌన్, ఖాజీపేట, కాశినాయన మండలాల్లో భారీగా టీడీపీలోకి చేరికలు

ప్రతి కార్యకర్తా వీర సైనికుడిలా పనిచేస్తూ రాష్ట్రాభి వృద్ధిని కాంక్షించే టీడీపీకి రాజ్యాధికారం కట్టబెట్టాలని ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రచారం చేపట్టారు. వెల్లాల చెన్నకేశవ, సంజీవరాయస్వామి సన్నిధిలో సంజీవరాయస్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఆయన వెల్లాల, కుమ్మరిపల్లె, గోపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఖాజీపేట మండలం రావులపల్లెలో మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో 200 కుటుంబాలు టీడీపీలో చేరారు. బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో కాశినాయన మండలంలో పలుకుటుంబాలను పార్టీలో చేర్చుకున్నారు. వివరాల్లోకెళితే....



వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన ప్రొద్దుటూరు 21 వార్డు ప్రజలు - పుట్టా సమక్షంలో టీడీపీలో చేరిన గ్రామస్థులు

రాజుపాలెం, ఏప్రిల్ 11: వెల్లాల చెన్నకేశవ, సంజీవరాయస్వామి సన్నిధిలో టీడీపీ అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి ప్రచారం మొదలు పెట్టారు. గురువారం సంజీవరాయస్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఆయన వెల్లాల, కుమ్మరిపల్లె, గోపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డికి సైకిలు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీజేపీ జిల్లా కన్వీనరు గొర్రె శ్రీనివాసులు, నంద్యాల రాఘవరెడ్డి, నంద్యాల కొండారెడ్డి, కుమ్మరిపల్లె వెంకటస్వామి రెడ్డి, జీరెడ్డి శివశంకర్‌రెడ్డి, వెల్లాల భాస్కర్, లక్ష్మీనారాయణరెడ్డి, పద్మావతమ్మ, రామసుబ్బారెడ్డి, తోట మహేశ్వర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఖాదర్ బాషా, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల టీడీపీ నేతలు పాల్గొన్నారు.

బీసీలంటేనే టీడీపీ : వరదరాజులరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాం నుంచే బీసీలకు పూర్తిగా న్యాయం జరుగుతోందని, బీసీలంటేనే టీడీపీ అని ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం వెల్లాల పుణ్యక్షేత్రంలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపంలో జయహో బీసీ సింహగర్జనలో ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఏకమై టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ కన్వీనరు శ్రీనివాసులు, మండల బీసీ నేతలు మానికింది ఖాదర్‌బాషా, వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

రాచమల్లును ఇంటికి పంపాలి

ప్రొద్దుటూరు , ఏప్రిల్ 11: వైసీపీ అరాచక ప్రభుత్వాన్ని గద్దెదింపి ప్రొద్దుటూరులో రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని ఇంటికి పంపాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం 21 వవార్డులో చాగంరెడ్డి ప్రేమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది టీడీపీలో చేరారు. వీరందరికి వరదరాజుల రెడ్డి భూపేష్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, కొత్తపల్లె పంచాయితీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు బోగాల లక్ష్మీనారాయణమ్మ, మాజీ కౌన్సిలర్లు సూర్యనారాయణరెడ్డి పాములేటి నరసింహులు, కాకుమాని ఆనంద్, బాదుబోయిన సుబ్బారావు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి...

అట్లూరు, ఏప్రిల్ 11: వేములూరులో టీడీపీ సీనియర్ నేత మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి బద్వేలు బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్న గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ వస్తుందని బద్వేలు అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు, రాష్ట్రంలోని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాలు తోడై బద్వేలు నియోజకవర్గం అభివృద్ధి చేస్తారన్నారు. కమలం గుర్తుకు ఓటు వేయాలంటూ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి సైకిలు గుర్తుకు ఓటు వేయాలంటూ కరపత్రాలు చూపుతూ ప్రచారం నిర్వహించారు. కడప టీడీపీ మహిళా పార్లమెంటరీ అధ్యక్షురాలు సుధారాణి, అట్లూరు మండల ఇన్‌చార్జ్ రెడ్డయ్య, మాజీ మండల అధ్యక్షుడు అమర్‌నాథరెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, సురా గంగిరెడ్డి, గురుప్రసాద్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చింతకుంట గోపాల్‌రెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, రాజారెడ్డి, పుల్లారెడ్డి, నరసింహులు, దానం, లక్ష్మీదేవి, కాసల అయ్యవారయ్య, నారాయణరెడ్డి, పుల్లారెడ్డి, కొండూరు గోపాల్‌రెడ్డి, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ విజయం సాధిస్తుంది

పోరుమామిళ్ల, ఏప్రిల్ 11: నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా బీజేపీ మూడు ప్రధాన పార్టీల కలయికతో విజయం సాధిస్తామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పలూరు రామసుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఎన్నికల్లో మూడు పార్టీల కలయికతో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్న విజయం సాధిస్తారన్నారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, టీడీపీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, కల్వకూరి నడిపి వెంకటసుబ్బయ్య, మల్లికార్జునరెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యులు ఉట్టిశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

200 కుటుంబాలు టీడీపీలో చేరిక

ఖాజీపేట, ఏప్రిల్ 11: ప్రతి కార్యకర్త నెల రోజులు సైనికుడిలా పనిచేసి గెలుపు కోసం కృషి చేయాలని మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. గురువారం రావులపల్లెలో గంగవరం ఆదినారాయణరెడ్డి, సుమన్‌రెడ్డి, నాగమునిరెడ్డి, పగిడాల బాలిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నిత్యానందరెడ్డి, రంగారెడ్డి, జయరామిరెడ్డి, తవ్వా ఓబుళరెడ్డి, లక్కు పెద్దపుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి, అనుచరవర్గం పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో రాలయసీమ అబ్జర్వర్ రవి చంద్రయాదవ్, టీడీపీ నేతలు గోవిందురెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, వాకమల్ల వెంకటరామిరెడ్డి, సుబ్బయ్య, బండి వెంకటేశ్, హరినాథరెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, గోవిందు సుబ్బయ్య, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, మల్లికార్జునరెడ్డి, బొర్రా శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి : విజయమ్మ

కాశినాయన ఏప్రిల్ 11: టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బద్వేలు టీడీపీ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు టీడీపీనేత రితీష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ముడమాల రమణారెడ్డి ఆధ్వర్యంలో కొండా రమనారెడ్డి, ముడమాల శశికుమార్‌రెడ్డి, ఎం.మల్లీశ్వర్‌రెడ్డి, సి.బాలక్రిష్ణ, ఆదిమూలం పెదరాముడు, మునెల్లి గురప్ప తదితర 70 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు రాజారెడ్డి, క్రిష్ణయ్య, తెలుగు యువత అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, ఎం.విజయ్‌కుమార్‌రెడ్డి, కొండా నరసింహారెడ్డి, గొంటువారిపల్లె రామసుబ్బారెడ్డి, హోండా రవీంద్రారెడ్డి, డి.క్రిష్ణారెడ్డి, నర్సాపురం సర్పంచ్ ఖాజావలి, పి.పోలిరెడ్డి, దాదాను భూపాల్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నర్శిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి ఇతర నేతలు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



వెల్లాలలో ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ప్రచారం - టీడీపీలో చేరిన వారితో విజయమ్మ, రితీష్‌రెడ్డి - వేములూరులో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న ప్రచారం

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 11: మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ నిలుస్తోందని మతగురువులు ఉద్ఘాటించారు. రంజాన్ పర్వదినం ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆర్‌అండ్‌బీ, పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కూడా ప్రార్థనలు చేశారు. దీంతో ఈద్గా మైదానం కిటకిటలాడింది. దర్గామసీదు ఇమామ్ మౌలానా మేరాజ్ రజఖాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అల్లాహ్ చూపిన శాంతి, కరుణ, దయ, సేవా మార్గంలో నడుచుకోవాలన్నారు. రంజాన్ పర్వదినం విశిష్టతను, అల్లాహ్ గొప్పతనాన్ని, ఖురాన్ పవిత్రత గురించి వివరించారు. ఈద్గా వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. అంజుమన్ అహ్లే ఇస్లాం కమిటీ అధ్యక్షుడు బొల్లవరం బాష, కార్యదర్శి ఇలియాస్ ఖురేషి, కోశాధికారి ఖాదర్‌వలి, జామియామసీదు మాజీ అధ్యక్షుడు అహ్మద్‌హుస్సేన్, మత పెద్దలు, పాల్గొన్నారు.

జమ్మలమడుగులో....

జమ్మలమడుగు, ఏప్రిల్ 11: సమాజంలోని పేదలకు దానధర్మాలు చేయడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, ఇస్లాం ముఖ్య ఉద్దేశమని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్‌షా షాదిక్‌పాషాఖాద్రి సూచించారు. గురువారం పెన్నానది వడ్డునగల షాహీఈద్గా ఆవరణలో పవిత్ర రంజాన్ పండుగ ఈదుల్‌ఫితర్ ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని నాగులకట్ట శివార్లలో ముస్లిం మత పెద్దలు రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. గౌసియా మసీదు పీఠాధిపతి గౌస్‌పీరాఖాద్రి రంజాన్ మాసం గురించి వివరించారు. కార్యక్రమంలో పీఠాధిపతి గురువులు, ముస్లిం మైనార్టీ నేతలు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ముల్లాజానీ, తదితరులు, పట్టణంలోని ఈద్గా వద్ద టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

మైలవరంలో....

మైలవరం, ఏప్రిల్ 11: పేదలకు దానధర్మాలు చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఇస్లాం ముఖ్య ఉద్దేశమని గురువులు తాహీర్ పీరాఖాద్రి అన్నారు. ముస్లింలు, చిన్నారులతో కలిసి ఈద్గా వద్ద పవిత్ర రంజాన్ పండుగ నవాజ్ నిర్వహించారు. పేద సాదలకు తమ శక్తి మేర సహాయ సహకారాలు అందించడం, ఇతరులతో కలిసి మెలసి మెలగడం, నమాజు చదవడం, ఉపవాసాలు పాటించడం ఇస్లాం ముఖ్య ఉద్దేశమన్నారు.



ప్రొద్దుటూరులో మౌలానామేరాజ్ రజఖాద్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కొండాపురంలో....

కొండాపురం, ఏప్రిల్ 11: మండలంలో రంజాన్ పండుగను ముస్లింలు గురువారం ఘనంగా చేసుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లింలు నమాజు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు ప్రకటించుకున్నారు. పేదలకు దానధర్మాలు నిర్వహించారు.

ఎర్రగుంట్లలో....

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 11: నెలరోజుల కఠిన ఉపవాసాల అనంతరం ముస్లింలు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. వలసపల్లె రోడ్డులోని ఈద్గాలో, ముద్దనూరు రోడ్డులోని జామియా మసీదులో, ఎర్రగుంట్ల నగరపంచాయతీలోని మసీదులకు తరలివచ్చిన ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిలమకూరు ఈద్గాలోను, ఇతర గ్రామాల్లోని మసీదుల్లో పెద్దఎత్తున ప్రార్థనలు నిర్వహించారు.

ముద్దనూర్లలో....

ముద్దనూరు ఏప్రిల్11: మండలంలో ముస్లింలు రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా చేసుకున్నారు. ఉదయం ముస్లింలు తాడిపత్రి రోడ్డులోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శుభాకాంక్షలు ప్రకటించుకున్నారు.

నిత్యావసరాలు పంపిణీ

మండల కేంద్రం ముస్లింలకు రంజాన్ పండుగ వేళ డాక్టర్ మధుసూదనరెడ్డి నిత్యావసరాలను అందించారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కేజీ చికెన్, కూరగాయలను దాదాపు 500 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఏటా రంజాన్ పర్వదినం పురస్కరించుకుని పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బద్వేలులో....

బద్వేలు రూరల్, ఏప్రిల్ 11: రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా చేసుకున్నారు. స్థానిక సిద్దవటం రోడ్డులోని ఈద్గా వద్ద ఉదయాన్నే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతగురువు అబ్దుల్ హాదీ మౌలానా రంజాన్ విశిష్టత గురించి వివరించారు. స్నేహితులకు విందు నిర్వహించారు.

మజ్జిగ పంపిణీ

పోరుమామిళ్ల, ఏప్రిల్ 11: రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలకు బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్న ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఇమాం హుసేన్, ప్రొఫెసరు బాషా, సెంబరువల్లి కుమారుడు మస్తాన్ పాల్గొన్నారు. రంగసముద్రం ఈద్గా వద్ద పోరుమామిళ్ల, రంగసముద్రం ప్రాంతాల ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు రంజాన్ ప్రాముఖ్యత వివరించారు. అనంతరం బంధువులు, స్నేహితులతో కలిసి విందు భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు.

కాశినాయనలో....

కాశినాయన ఏప్రిల్ 11: మండల వ్యాప్తంగా గురువారం ముస్లింలు రంజాన్ పండుగను సంప్రదాయ బద్ధంగా చేసుకున్నారు. నర్సాపురం, గొంటువారిపల్లె, అమగంపల్లె, అంబవరం, వరికుంట్ల తదితర గ్రామాల ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు.

మైదుకూరులో....

మైదుకూరు, ఏప్రిల్ 11: నెల రోజులు పవిత్ర నిష్టతో ఉన్న ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఐక్యతకు ప్రతీకగా మైదుకూరులో సమీప ఈద్గాల వద్ద ప్రార్థనలు చేపట్టారు. డీఎస్పీ వెంకటేసులు పర్యవేక్షణలో ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డి భద్రతా చర్యలు చేపట్టారు.

ఖాజీపేటలో....

ఖాజీపేట, ఏప్రిల్ 11: మండల పరిధిలోని ప్రతి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అగ్రహారంలోని నత్తడ్‌షావల్లి ఈద్గాలో రంజాన్ సందర్భంగా ముస్లింలు ఉపవాసం విరమించి ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు ప్రకటించుకున్నారు. రంజాన్ పండుగను మతాలకు అతీతంగా ఆనందోత్సాహాల మధ్య చేసుకున్నారు.

చాపాడులో....

చాపాడు, ఏప్రిల్ 11: మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని ఆలింగనం చేసుకున్నారు. చాపాడు, అన్నవరం, వెదురూరు, రాజుపాళెం, అల్లాడుపల్లె, తిమ్మాయపల్లె ముస్లింలు పండుగ చేసుకున్నారు.



చాపాడులో...

13న షర్మిల బహిరంగ సభ

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 11: పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ సభ 13వ తేదీ ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పీఎండీ నజీర్ తెలిపారు. 13వ తేదీ శనివారం సాయంత్రం 6.30 గంటలకు వన్‌టౌన్ సర్కిల్ వద్ద సభ నిర్వహిస్తారని, సభలో ఆమె మాట్లాడతారని, సభ అనంతరం గాంధీరోడ్డు, టీబీరోడ్డు, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహిస్తారన్నారు.

శివాలయం సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించి ఆ తర్వాత ఆర్టీసీ బస్టాండు వరకు రోడ్‌షో నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో షర్మిల, మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, జిల్లా నేతలు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

గోపవరం, ఏప్రిల్ 11: బద్వేలు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెలిపారు. బ్రేకర్ల మరమ్మత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఈద్గా వద్ద మజ్జిగ పంపిణీ

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 11: రంజాన్‌పర్వదినం సందర్భంగా కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేసి వచ్చే ముస్లింలకు మజ్జిగ పంపిణీ చేట్టారు. టీడీపీ నేత కొండారెడ్డి ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ వారిని ఆలింగనం చేసుకుని మత సామరస్యాన్ని పాటించారు. వారికి వేసవి తాపాన్ని కొంత వరకైనా తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేపట్టామని ఆయన తెలిపారు.

మహిళా విద్యకు మొదటి అడుగు పూలేతోనే

బద్వేలు, ఏప్రిల్ 11: స్త్రీ విద్య కోసం పూనుకుని తన భార్య సావిత్రిబాయిపూలేతోనే దానిని ఆచరణలోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్యే పిఎం.కమలమ్మ కొనియాడారు. గురువారం జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఆమె మాట్లాడారు. చిన్నపరెడ్డి, బద్వేలు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాష, రత్నం పాఠశాల కరస్పాండెంట్ రత్నం, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్, కాంగ్రెస్ నేతలు శ్రీహరి, సుధాకర్‌రెడ్డి , గంగా మస్తాన్, ఖాజా పాల్గొన్నారు. సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సుందరయ్య భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, రామలక్షుమ్మ, ఆదిలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయజ్యోతి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్యుతరాజు, బి.కోడూరు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గుర్రప్ప, కాంగ్రెస్ నేతలు జకరయ్య, సుధాకర్‌రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పోరుమామిళ్లలో...

పోరుమామిళ్ల, ఏప్రిల్ 11: జ్యోతిరావుపూలే గొప్ప సంఘ సంస్కర్త అని సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి అన్నారు. జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా ఎస్టీయూ భవన్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్లు సుబ్రమణ్యం, చంద్రహాసరెడ్డి, సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, వెంకట్రామయ్య, రామగోపాల్‌రెడ్డి, బాలచెన్నయ్య తదితరులు ఉన్నారు.

జమ్మలమడుగులో...

జమ్మలమడుగు, ఏప్రిల్ 11: సమాజంలో అంటరానితనాన్ని కులపర వివక్షతలను, అన్యాయాలను రూపుమాపడానికి నింతరం పోరాడి జీవితాన్ని ధారపోసిన మహోన్నత నేతలు మహాత్మాజ్యోతిరావుపూలే అని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పిచికెబాబు తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, బీజేపీ ఎస్సీ మోర్చ నేతలు మేకల అంజనేయులు, పుష్పరాజు, జగన్, సుధాకర్, బాలస్వామి, నాగరాజు, ఓబన్న, బాబు, పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో....

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 11: భారత దేశంలోని కులవ్యవస్థ నిర్మూలన జరిగినిదే ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లదని సాంఘికపోరాటాలు చేసిన గొప్ప దార్శనీకుడు మహత్మ జ్యోతి బా పూలే అని బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రారామాంజనేయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీనేతలు కొత్త పల్లె శీను, బాస్కర్‌రావు, సంటెన్న,అంకాల కొండయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.